RNI NO : TELTEL/2023/88524

మెదక్ టుడే

దిన పత్రిక

ఎడిటర్ : సిహెచ్. శివకుమార్ సంపుటి : 04 సంచిక : 212
శుక్రవారం, జులై 17, 2026, పేజీలు - 4 వెల : 2/-

**మంచిమాట**

చిరునవ్వు, మౌనం రెండూ గొప్ప ఆయుధాలు. చిరునవ్వుతో చాలా సమస్యలను పరిష్కరించుకోవచ్చు. మౌనంతో చాలా సమస్యలను రాకుండా చూసుకోవచ్చు.

# తెలంగాణ కేబినెట్ భేటీ..

## చర్చించే కీలక అంశాలు ఇవే..!



హైదరాబాద్, జులై 16 : తెలంగాణ కేబినెట్ సమావేశం జులై 17 న జరగనుంది. సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన సచివాలయంలోని 6వ అంతస్తులో మధ్యాహ్నం 3 గంటలకు కేబినెట్ అత్యవసరంగా భేటీ కాన ంది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు అధికారిక ఉత్తర్వులు జారీ చేశా రు. ఈ సమా వేశంలో కరవు పరిస్థితులు, కాళే శ్వరం, మూసీ పునరుజ్జీవనం, సాగునీటి ప్రాజె క్టులు అలాగే కీలక బిల్లులపై చర్చిం చను ంది. ముఖ్యంగా కొన్ని ప్రాజెక్టుల రీ-ఎస్టిమేషన్స్ ప్రతి పాదనలకు మంత్రివర్గం ఆమోదం తెలిపే అవ కాశం ఉన్నట్లు తెలుస్తోంది.రాష్ట్రంలో భూగర్భ జలాలు అడుగంటిపోతుండటంపై సమీక్షిం చను న్నారు. కరవును తట్టుకునేలా రైతులకు ప్రత్యా మ్నాయ పంటల సాగును ఎలా ప్రోత్సహి ంచాలనే అంశంపై మంత్రివర్గం సుదీర్ఘంగా చర్చించే అవకాశం ఉంది. వీటితోపాటు గోదా వరి-బనకచర్ల ప్రాజెక్టు,కృష్ణా, గోదావరి నదీ జలాల బోర్డుల అంశాలు, తుమ్మిడి హట్టి ప్రాజెక్ట్ పై చర్చించనున్నారు.అలాగే రాష్ట్రంలో సరికొత్త 'మున్సిపల్ చట్టాన్ని' ప్రవేశ ెట్టేందుకు రేవంత్ సర్కార్ కసరత్తులు చేస్తోంది. ఈ నూతన మున్సిపల్ చట్టం ఉంది.

## బోనమెత్తిన భాగ్యనగరం..

### గోల్కొండ కోటలో తొలి బోనం..



హైదరాబాద్, జులై 16 : ఆషాఢ బోనాల మహోత్సవాలు గోల్కొండ జగదాంబిక అమ్మవారికి తొలి బోనం సమర్పణతో ఘనంగా ప్రారంభమయ్యాయి. భాగ్యనగరం అంతా పోతు రాజుల విన్యాసాలు, శివసత్తుల పూనకాలు, భక్తుల సందడితో ఆధ్యాత్మిక వాతావరణంలో మునిగిపోయింది. బోనాల కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.20 కోట్లతో ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. జీహెచ్ఎంసీ, పోలీసులు, ఇతర శాఖలు భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నాయి. వరుణుడి కరుణతో తొలి రోజు వేడుకలు మరింత ఉత్సాహంగా సాగాయి. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే ఆషాఢ బోనాల మహోత్సవాలు బుధవారం (జూలై 16) ఘనంగా ప్రారంభం అయ్యాయి. చారిత్రాత్మక గోల్కొండ కోటలోని జగదాంబిక అమ్మవారికి తొలి బోనం సమర్పించడంతో హైదరాబాద్ నగరం భక్తిరసంలో మునిగిపోయింది. తొలి రోజే వరుణుడు కూడా కరుణించడంతో భక్తులు మరింత ఆనందోత్సాహాలతో అమ్మవారిని దర్శించుకున్నారు. గోల్కొండ కోటలో ప్రారంభమైన బోనాల వేడుకలతో హైదరాబాద్ అంతటా ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. పోతురాజుల వీరనృత్యాలు, శివసత్తుల పూనకాలు, ఘటాల ఊరేగింపులు, డప్పుల మోతల మధ్య అమ్మవారి ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి.ముత్యాలమ్మ, ఎల్లమ్మ, పోచమ్మ వంటి గ్రామదేవతలకు మహిళలు సంప్రదాయబద్ధంగా బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## హిందూ సంస్కృతిపై దాడి చేస్తున్నారు

### : కేంద్రమంత్రి బండి సంజయ్



హైదరాబాద్, జులై 16 : భాగ్యనగరంలోని పాతబస్తీ సైదాబాద్‌లో ఉన్న సక్సెస్ స్కూల్‌లో రెండోతరగతి చదువుతున్న ఓ హిందూ విద్యార్థికి హోమ్‌వర్క్‌లో కల్మా, సూరహ్ ఫాతిహా చదివి రావాలని స్కూల్ డైరీలో రాశారు. ఈ విషయాన్ని కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ తీవ్రంగా ఖండించారు. కొంతమంది హిందూ సంస్కృతిపై బలవంతంగా దాడి చేస్తున్నారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సైదాబాద్ సక్సెస్ స్కూల్ యాజమాన్యం తీరుపై ధ్వజమెత్తారు.సెక్యూలర్ సంఘాలు ఎందుకు నోరు మెదపట్లేదు..ఈరోజు (గురువారం) హైదరాబాద్ వేదికగా మీడియాతో బండి సంజయ్ మాట్లాడారు. కల్మా సూరహ్ ఫతే చదవాలని హుకుం జారీ చేయడం దుర్మార్గమని పేర్కొన్నారు. సోకాల్డ్ సెక్యూలర్ సంఘాలు ఎందుకు ఈ విషయంపై నోరు మెదపడం లేదు? అని ప్రశ్నించారు. హిందూ సమాజమంతా ముక్తకంఠంతో ఈ విషయాన్ని ఖండించాలని అన్నారు. సైదాబాద్ సక్సెస్ స్కూల్ యాజమాన్యంపై వెంటనే రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. చూసీ చూడనట్లుగా వ్యవహరిస్తే... తెలంగాణ అంతటా ఇదే సంస్కృతి విస్తరించే ప్రమాదం ఉందని హెచ్చరించారు.మజ్లిస్ నాయకులపై చర్యలు తీసుకోవాల్సిందే..ఆటోడ్రైవర్ భరత్‌ను వేధించిన పోలీసులు, మజ్లిస్ నాయకులపై తక్షణమే చర్యలు తీసుకోవాల్సిందేనని బండి సంజయ్ డిమాండ్ చేశారు.

# కేసీఆర్ హయాంలో ఇరిగేషన్ వ్యవస్థను నాశనం చేశారు..

■ మంత్రి ఉత్తమ్ ధ్వజం



భద్రాద్రి కొత్తగూడెం, జులై 16 : కేసీఆర్ హయాంలోని పదేళ్లలో ఇరిగేషన్‌పై లక్షల కోట్లు ఖర్చు చేశారని తెలంగాణ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. కమీషన్లకు కక్కుర్తి పడి నిర్మాణం చేసిన కాళేశ్వరం కూలిందని విమర్శించారు. కేసీఆర్ పాలనలో సాగునీటి ప్రాజెక్టుల కోసం రూ.లక్షా 80 వేల కోట్లు ఖర్చు పెట్టారని అన్నారు. ఈరోజు (గురువారం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో మంత్రి ఉత్తమ్ పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. గొప్పలు చెప్పుకున్న గత ప్రభుత్వం తెలంగాణకు ఎంత నష్టం చేసిందో స్పష్టంగా కనపడుతోందని అన్నారు సీతారామసాగర్ ప్రాజెక్టను పూర్తి చేస్తాం..సీతారామసాగర్ ప్రాజెక్ట్‌ను తప్పకుండా పూర్తి చేస్తామని మంత్రి ఉత్తమ్ స్పష్టం చేశారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో గోదావరి జలాలను పారిసా ్తమని చెప్పుకొచ్చారు. కేసీఆర్ హయాంలో సీతారామ సాగర్‌కు కనీసం ఒక్క ఎకరానికి కూడా సాగునీరు ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. సీతారామసాగర్ బీఆర్ఎస్ పాలనకు నిదర్శనమని అన్నారు. కాళేశ్వరానికి మూడేళ్లలో ఎలా బీటలు వచ్చాయో చూశామని చెప్పారు. మేడిగడ్డ కూడా బీఆర్ఎస్ హయాంలోనే కూలిందని విమర్శించారు. డీపీఆర్‌లో ఉన్న ఫౌండేషన్‌ను మార్చి మరో పద్ధతిలో నిర్మించారని తెలిపారు.నాణ్యత లోపంతో బ్యారే జీలు నిర్మించారు..సుందిళ్ల ప్రతిపాదిత స్థలంలో కాకుండా మరో చోట నిర్మించారని మంత్రి ఉత్తమ్ మండిపడ్డారు. రైతుల నుంచి తాము వరి కొనుగోళ్లు చేసి నేరుగా అకౌంట్‌లో డబ్బులు వేశామని వెల్లడించారు. మూడు బ్యారేజీలు టెస్ట్ నడుస్తోందని.. లాజికల్‌గా తమ ప్రభుత్వం నడుచుకుంటుందని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ హయాంలో నాణ్యత లోపంతో బ్యారేజీలు నిర్మించారని అన్నారు. కేసీఆర్ హయాంలో లక్షల కోట్లు ఖర్చు పెట్టి ఒక్క ప్రాజెక్ట్ కూడా సరిగా ఎందుకు పూర్తి చేయలేదని నిలదీశారు. ఇరిగేషన్ వ్యవస్థను పూర్తిగా నాశనం చేసిన ఘనత కేసీఆర్ సర్కార్‌దే అని ఎద్దేవా చేశారు.

### తెలంగాణ ఎనర్జీ స్టోరేజ్ హబ్‌గా

# ఎదుగుతోంది

## : కేటీఆర్



హైదరాబాద్, జులై 16 : తెలంగాణలో ఎనర్జీ స్టోరేజ్ హబ్‌గా మార్చేందుకు కేసీఆర్ హయాంలో చేసిన తమ ప్రయత్నాలు ఫలిం చడం చూసి చాలా సంతోషంగా ఉందని బీఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వ కుంట్ల తారక రామారావు వ్యాఖ్యానించారు. మహబూబ్‌నగర్‌లోని గిగా కారిడార్‌లో అమరరాజా సంస్థ 'కస్టమర్ క్వాలిఫికేషన్ ప్లాంట్' (జ్యూ)ను ప్రారంభించిందని పేర్కొన్నారు. ఇది మహబూ బ్‌నగర్‌లో ఆ సంస్థ పెట్టనున్న రూ.9,500 కోట్ల పెట్టుబడిలో కీలక మైలురాయని తెలిపా రు.తాము సాధించగలిగిన అతిపెద్ద ఎనర్జీ స్టోరేజ్ (ఇంధన నిల్వ) పెట్టుబడుల్లో ఇది ఒకటని కేటీఆర్ వెల్లడించారు. వచ్చే ఏడాది ఆ కంపెనీ గిగాఫ్యాక్టరీలో వాణిజ్యపరమైన ఉత్పత్తి ప్రారంభం కావడానికి ముందే, ప్రొడక్ట్, ప్రాసెస్ క్వాలిఫికేషన్‌కు ఈ సదుపాయం వీలు కల్పిస్తుందని చెప్పుకొచ్చారు. తద్వారా బ్యాటరీ ఆర్ అండ్ డీ (పరిశోధన), కమర్షియల్ మ్యానుఫ్యాక్చరింగ్‌కు మధ్య ఇది ఒక వారధిలా నిలుస్తుందని వివరించారు. ఇది అధునాతన ఎనర్జీ స్టోరేజ్ తయారీ హబ్‌గా తెలంగాణ స్థానాన్ని మరింత బలోపేతం చేస్తోందని మాజీ మంత్రి కేటీఆర్ పేర్కొన్నారు.

### సీనియర్‌లు అంతా పార్టీని వీడుతున్నా మేనల్లుడినే

# మెచ్చుకుంటున్న మమతాబెనర్జీ



పశ్చిమబెంగాల్ : రాజకీయాల్లో భారీ రాజకీయ సంక్షోభం నెలకొన్నది. అధికార తృణమూల్ కాంగ్రెస్ అంతర్గత విభేదాలు రోజురోజుకూ ముదురుతున్నాయి. పార్టీకి ఎన్నో ఏళ్లుగా అండగా నిలిచిన సీనియర్ నాయకులు ఒక్కొక్కరుగా తిరుగుబాటు శిబిర ంలో చేరుతున్నా.. తృణమూల్ చీఫ్ మమతా బెనర్జీ మాత్రం తన మేనల్లుడు, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి అభిషేక్ బెనర్జీ నాయకత్వంపై పూర్తి విశ్వాసం వ్యక్తంచేస్తున్నారు.తాజాగా టీఎంసీ సీనియర్ నేత, కమర్‌హాటి ఎమ్మెల్యే మదన్ మిత్రా తిరు గుబాటు వర్గంలో చేరడం రాజకీయంగా పెద్ద చర్చకు దారి తీసింది. మూడు దశాబ్దాలకుపైగా మమతకు అత్యంత సన్నిహి తుడిగా, పార్టీ ఆవిర్భావం నుంచే కీలక నేతగా ఉన్న మదన్ మిత్రా తీసుకున్న నిర్ణయం టీఎంసీకి గట్టి ఎదురుదెబ్బగా భావిస్తు న్నారు. ఇటీవల ఆయన కుటుంబసభ్యులకు పాఠశాల నియా మకాల కేసులో ఈడీ నోటీసులు జారీ కావడం, ఆ తర్వాత ఈ రాజకీయ పరిణామం చోటుచేసుకోవడం మరింత ఆసక్తిని రేకెత్తిస్తోంది.ఇప్పటికే పలువురు సీనియర్ నేతలు కూడా మమత శిబిరాన్ని వీడి తిరుగుబాటు వర్గంలో చేరారు. పార్టీలో నిర్ణయాలన్నీ కొద్దిమంది చేతుల్లోనే కేంద్రీకృతమయ్యాయని, సీనియర్ నాయకులకు ప్రాధాన్యం తగ్గిందని తిరుగుబాటు నేతలు ఆరోపిస్తున్నారు. ముఖ్యంగా అభిషేక్ బెనర్జీ చుట్టూ ఏర్పడిన నాయకత్వ వ్యవస్థపై వారు బహిరంగంగానే అసంతృప్తి వ్యక్తంచేస్తున్నారు. అయితే ఈ విమర్శలను మమతాబెనర్జీ పూర్తిగా తోసిపుచ్చారు.అభిషేక్ ఎలాంటి తప్పు చేయలేదని, భవిష్యత్తులో కూడా ఆయన పార్టీకి కీలక నాయకుడిగానే కొనసా గుతారని మమత స్పష్టంచేశారు. కొంతమంది పార్టీని వీడినా, టీఎంసీ బలహీనపడదని, నమ్మకమైన కార్యకర్తలు, ప్రజలే తమ అసలు బలమని ఆమె వ్యాఖ్యానించారు. రాజకీయ విశ్లేషకుల అభిప్రాయం ప్రకారం.. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో టీఎంసీ ఎదుర్కొన్న పరాజయం తర్వాత పార్టీలో అసంతృప్తి మ రింత పెరిగింది. ఎన్నికల ఫలితాలపై సమీక్ష, భవిష్యత్తు వ్యూ హంపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఇదే ఇప్పుడు బహిరంగ తిరుగుబాటుకు దారితీసిందని అంటున్నారు.మరోవైపు తిరుగుబాటు వర్గం.. పార్టీ గుర్తు, సంస్థాగత హక్కులపై కూడా పోరాటం కొనసాగిస్తోంది. ఈ అంశం ఎన్నికల సంఘం వరకు వెళ్లే అవకాశాలు ఉన్నాయని జరుగుతోంది.

# అమరావతిలో తొలిసారి జగన్నాథ రథయాత్ర..

## సంప్రదాయ క్రతువులతో ప్రారంభించిన సీఎం చంద్రబాబు..



అమరావతి: రాజధాని అమరావతిలో తొలిసారిగా నిర్వహించిన జగన్నాథ రథయాత్ర కార్యక్రమానికి ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు హాజరయ్యారు. సంప్రదాయ వస్త్రధారణలో పాల్గొని గుంటూరు జిల్లా వెంకటపాలెంలోని టీటీడీ వేంకటేశ్వర స్వామి ఆలయం నుంచి జగన్నాథ రథయాత్రకు శ్రీకారం చుట్టారు.అమరావతిలో తొలిసారి జగన్నాథ రథ యాత్ర.. సంప్రదాయ క్రతువులతో ప్రారంభించిన సీఎం చంద్ర బాబు. .అమరావతి: రాజధాని అమరావతిలో తొలిసారిగా నిర్వహించిన జగన్నాథ రథయాత్ర కార్యక్రమానికి ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు హాజరయ్యారు. సంప్రదాయ వస్త్రధారణలో పాల్గొని గుంటూరు జిల్లా వెంకటపాలెంలోని టీటీడీ వేంకటేశ్వర స్వామి ఆలయం నుంచి జగన్నాథ రథయాత్రకు శ్రీకారం చుట్టారు. రథాన్ని లాగే ముందు ఒడిశాలోని పూరీలో జగన్నాథ స్వామికి నిర్వహించే ప్రత్యేక పూజలను సీఎం చంద్రబాబు నిర్వహించారు.అనంతరం అమరావతి రాజధాని నగర బృహత్ ప్రణాళికతో కూడిన చిత్ర పటాన్ని తలపై పెట్టుకుని అమరావతి విశ్వ నగరంగా ఎదగాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు. పూరీలో నిర్వహించే సంప్రదాయ క్రతువులో భాగంగా జగన్నాథ రథం ముందు భాగాన్ని బంగారు చీపురుతో ఊడ్చి శుభ్రం చేశారు. ఆపై జగన్నాథుడు, బలభద్రుడు, సుభద్రమ్మలు ఆశీనులైన రథాన్ని తాడుతో లాగారు. సీఎం చంద్రబాబుతో పాటు కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, మంత్రి నారాయణ, స్థానిక శాసనసభ్యులు, పెద్ద సంఖ్యలో భక్తులు రథాన్ని లాగారు.ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. అమరావతిలో మొదటిసారిగా నిర్వహించిన జగ న్నాథ రథయాత్రలో పాల్గొనడం ఎంతో సంతోషాన్ని ఇచ్చింద న్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనడం తన పూర్వజన్మ సుకృ తమని పేర్కొన్నారు. భారతదేశంలో జగన్నాథ రథయాత్రకు ఎంతో ప్రత్యేకత ఉందన్న సీఎం.. ఒడిశాలోని పూరీలో జరిగే రథ యాత్రలో అందరూ పాల్గొనడం సాధ్యం కాదన్నారు. ఇక నుంచి ప్రతిఏటా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని ఇస్కాన్ ప్రకటి ంచడం సంతోషదాయకమని తెలిపారు. పూరీ రథయాత్రకు ఎం తో విశిష్టత ఉందని, అలాంటి సీఎం పేర్కొన్నారు.

## అమెరికా కంటే చైనావైపే ప్రపంచం మొగ్గు

### విశ్వసనీయతలో ట్రంప్‌ను దాటేసిన జిన్‌పింగ్



అమెరికా: దశాబ్దాల నుంచి అగ్రరాజ్యంగా చలామణి అవుతున్న అమెరికా ప్రాభవం క్రమ ంగా తగ్గు తోందని తాజాగా ఓ సర్వే తెలిపింది. ప్రపంచ ప్రజల్లో అమెరికా పట్ల ఉన్న సగటు సానుకూల వైఖరి క్షీణి స్తోంది.. ఇదే సమయంలో చైనా పట్ల సానుకూల అభిప్రాయం పెరిగిందని పేర్కొంది. అలాగే, డొనాల్డ్ ట్రంప్, షీ జిన్‌పింగ్‌ల పట్ల ప్రజల వైఖరి ఎలా ఉందనేది కూడా ఈ నివేదిక వెల్ల డించింది. ఐరోపా, ఆసియా-పసిఫిక్‌లోని కొన్ని ధనిక దేశాలు చైనా పట్ల ఇప్పటికీ ప్రతికూ లం గానే ఉన్నప్పటికీ అమెరికా పట్ల వారికున్న ఆదరణ కూడా మునుపటి కంటే తగ్గడం గమ నార్హం.ప్రపంచం అమెరికాను నమ్మడం లేదా? చైనావైపు మొగ్గుచూపుతుందా? డొనాల్డ్ ట్రంప్ విశ్వసనీయతను కోల్పోయారా? చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్‌కు ఆదరణ పెరుగుతుందా? అంటే అవుననే అంటోంది ప్యూ రిసెర్చ్ సెంటర్ సర్వే. ఈ ఏడాది ఆరంభంలో ప్రపంచవ్యాప్తంగా 36 దేశాలు, ఇతర భూభాగాల్లో ప్యూ రిసెర్చ్ నిర్వహించిన సర్వేలో అమెరికా కంటే చైనా పట్ల ఎక్కువ సానుకూల వైఖరి ఉందని తేలింది. అలాగే, ఆ దేశాధినేతలు డొనాల్డ్ ట్రంప్, షీ జిన్‌పింగ్‌ల పట్ల ప్రజల్లో ఉన్న వ్యక్తమయ్యాయి.

# కొల్లూరులో ఓటర్ల నమోదుపై ప్రత్యేక దృష్టి: ఫారమ్‌లను పంపిణీ చేసిన తెల్లాపూర్ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి





**రామచంద్రపురం, జూలై 16:(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**

కొల్లూరులో జరుగుతున్న ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమంలో తెల్లాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి స్వయంగా పాల్గొని, స్థానిక ప్రజలకు ఓటరు నమోదు ఫారమ్‌లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటరు నమోదు యొక్క ప్రాముఖ్యతను వివరించారు. భాగంగా గత 20 రోజులుగా కొల్లూరులో ఓటర్ల నమోదు కార్యక్రమం జరుగుతోంది. తెల్లాపూర్ డివిజన్ పరిధిలో 33 బూత్‌లు ఉన్నాయి. ఈ 20 రోజులుగా అన్ని బూత్‌లలో పరిశీలన చేయడం జరుగుతోంది. కొల్లూరు డబల్ బెడ్రూమ్ మరియు కొల్లూరు గ్రామంలో కలిపి మొత్తం 11,000 ఓట్లు ఉన్నాయి. వీటికి సంబంధించి ఇప్పటికే సుమారు 10,000 ఎన్యూమరేషన్ ఫారమ్‌లను తీసుకోవడం జరిగింది. వీటిలో 7,000 ఫారమ్‌లను ఫిల్ చేసి సబ్మిట్ చేయడం జరిగింది. ఇంకా 4,000 ఫారమ్‌లను ఓటర్లు ఇంకా బిఎల్వోల దగ్గరకు తీసుకురాలేదు. ఎలక్షన్ కమిషన్ ఈ కార్యక్రమాన్ని పొడిగించింది. గతంలో 25 జూన్ వరకు మాత్రమే గడువు ఉండగా, ఇప్పుడు ఆగస్టు 3వ తేదీ వరకు పొడిగించారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరుతున్నాను. ముఖ్యంగా కొత్తగా ఇళ్లకు మారిన వారు, మరియు ఓటర్ జాబితాలో పేరు లేని వారు ఈ సమయాన్ని ఉపయోగించుకుని తమ వివరాలను నమోదు చేసుకోవాలి. మన ప్రజాస్వామ్య హక్కును కాపాడుకోవడానికి, మీ సమస్యలను నేరుగా నా దృష్టికి లేదా మా టీమ్ దృష్టికి తీసుకురావచ్చు. మేమంతా ఇక్కడే ఉండి మీకు కావాల్సిన సహాయం చేయడానికి సిద్ధంగా ఉన్నాం. మీ దగ్గర ఉన్న ఎన్యూమరేషన్ ఫారమ్‌లను స్వేచ్ఛగా ఫిల్ చేసి, మీ ఓటు హక్కును కోల్పోకుండా జాగ్రత్తగా బిఎల్వోల దగ్గరకు తీసుకువెళ్లి, ఫారమ్ పూర్తి చేసి సబ్మిట్ చేయండి. మీ ఓటును మీరు కాపాడుకోవాలని కోరుతున్నాం." రోహిణి మాట్లాడుతూ 11 బూత్‌లకు ఎస్ఐఆర్ ఇన్‌ఛార్జ్‌గా అపాయింట్ అయ్యాను. గత 15 రోజులుగా అన్ని బూత్‌లలో తిరుగుతూ, బిఎల్వోలు చేసే చిన్న చిన్న పొరపాట్లను గమనించి, అవి సరిచేయడానికి ఓటర్లకు అవగాహన కల్పిస్తున్నాను. మీ అందరికీ ఒక ఫారమ్ వస్తుంది, అందులో మీ పేరు మరియు ఫోటో ఐడి ఉంటుంది. ఒకవేళ మీరు 2002లో ఓటు వేసి ఉంటే, ఆ వివరాలు వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంటాయి, అవి చూసి ఈ ఫారమ్‌ను ఫిల్ చేయండి. లేదంటే మీ బిఎల్వోను అడగండి, వారు మీకు సహాయం చేస్తారు. మీరు 2002 వివరాల ప్రకారం తండ్రి లేదా తాత గారి పేరు, వారి వివరాలు మరియు వారితో మీ రిలేషన్ (తండ్రి/తాత అని) ఖచ్చితంగా నింపాలి. ఇవి లేకపోతే, ఫారమ్‌లో అడిగిన కనీస వివరాలైనా నింపాలి. ఇది అందరికీ తప్పనిసరి. మీరు ఫారమ్ సబ్మిట్ చేస్తేనే మీ ఓటు రద్దవకుండా ఉంటుంది. కాబట్టి దయచేసి అందరూ ఈ ఫారమ్‌లను పూర్తి చేసి సబ్మిట్ చేయండి. ఈ కార్యక్రమంలో రోహిణి, శివకాంత్, సిద్ధు, శ్యామ్, ప్రశాంత్, సాయి, అక్బర్ ఖాన్, డబల్ బెడ్ రూమ్ వాసులు పాల్గొన్నారు.

# గుంతలమయంగా చేగుంట బస్ స్టాండ్, బస్సుల రాకపోకలకు తీవ్ర అంతరాయం

- పరిశీలించిన చేగుంట ఉపసర్పంచ్ మహ్మద్ రఫీ




**చేగుంట, జూలై 16 మెదక్ టుడే న్యూస్**

చేగుంట బస్ స్టాండ్ ఆవరణ మొత్తం గుంతలమయం గా మారి బస్సుల రాకపోకలకు తీవ్ర ఇబ్బందిగా మారిందని అక్కడ ఉన్న కంట్రోల్ రూమ్ అతను మొన్న జరిగిన ఎమ్మెల్యే ప్రోగ్రాం లో చెప్పగా చేగుంట గ్రామ ఉప సర్పంచ్ మహమ్మద్ రఫీ పరిశీలించారు. బుధవారం ఉదయం స్థానికులతో కలిసి బస్ స్టాండ్‌ను అక్కడ ఉన్న మురుగు దొడ్లను, పరిశీలించిన ఆయన, ఆవరణలో అడుగడుగునా పెద్దపెద్ద గుంతలు ఏర్పడి బస్సులు లోపలికి రావడానికి, బయటకు వెళ్లడానికి డ్రైవర్లు నానా తంటాలు పడుతున్నారని, వర్షం పడితే గుంతల్లో నీరు నిలిచి బురదమయంగా మారి ప్రయాణికులు నడవలేని పరిస్థితిని గమనించారు. గుంతల వల్ల బస్సులు తరుచూ డ్యామేజ్ అవుతున్నాయి. డ్రైవర్లు, ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు. త్వరగా ఇవన్నీ గుంతలు పూడ్చి వేసి ప్రయాణీలకు, బస్సు లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సరి చేస్తామని హామీ ఇచ్చారు.

# కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వర స్వామివారిని దర్శించుకున్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

**పటాన్‌చెరు, జూలై 16:(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**

పటాన్‌చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి గురువారం ఉదయం కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వేంకటేశ్వర స్వామివారిని తిరుమలలో భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు. ఉదయం స్వామివారి సుప్రభాత సేవలో పాల్గొన్న ఎమ్మెల్యే అనంతరం ఆలయంలో ప్రత్యేక దర్శనం చేసుకుని స్వామివారి ఆశీస్సులు పొందారు. ఆలయానికి చేరుకున్న ఆయనకు తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) అధికారులు ఘనంగా స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనం అనంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం అందించి, స్వామివారి తీర్థప్రసాదాలను ఎమ్మెల్యేకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ, కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వర స్వామివారి అనుగ్రహంతో పటాన్చెరు నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖశాంతులతో, సిరిసంపదలతో వర్ధిల్లాలని, ప్రతి కుటుంబంలో ఆనందం నెలకొనాలని మనస్ఫూర్తిగా ప్రార్థించినట్లు తెలిపారు. అలాగే రాష్ట్ర ప్రజలందరికీ శాంతి, సుభిక్షం, అభివృద్ధి చేకూరాలని స్వామివారిని వేడుకున్నట్లు పేర్కొన్నారు. ఎమ్మెల్యే తో పాటు గూడెం సందీప్ రెడ్డి, సీనియర్ నాయకులు రామచంద్రారెడ్డి, సోమ శీనయ్య, సుధాకర్ గౌడ్, స్వామి వారిని దర్శించుకున్నారు.



# మెదక్ జిల్లా సామాజిక కార్యకర్తకు 'ఐకానిక్ ఇండియా అవార్డు 2026'






**చేగుంట జూలై 16 మెదక్ టుడే న్యూస్**

చేగుంట మండలం వడియారం గ్రామానికి చెందిన మీర్ గయాసుద్దీన్ కి ఆగస్టు 15 త్రీటయుగ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రదానం చేసే ప్రతిష్టాత్మక (ది ఐకానిక్ ఇండియా అవార్డు )2026 కు మెదక్ జిల్లాకు చెందిన సామాజిక కార్యకర్త, (టి ఆర్ వి ఎస్ )మెదక్ జిల్లా ప్రెసిడెంట్ మీర్ గియ్యాసుద్దిన్ఎంపికయ్యారు. జిల్లాలో దివ్యాంగుల సంక్షేమం, సాధికారత కోసం ఆయన చేస్తున్న నిస్వార్థ సేవ, అంకితభావాన్ని గుర్తిస్తూ ఈ అవార్డును ప్రదానం చేశారు. దివ్యాంగుల హక్కులు, సమ్మిళితత్వం, సమాన అవకాశాల కోసం ఆయన చేస్తున్న కృషి ఎందరికో స్ఫూర్తిగా నిలుస్తోందని అవార్డు ప్రదాన కమిటీ పేర్కొంది. నీతి ఆయోగ్, కేంద్ర కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ, ఎం ఎస్ ఎం ఈ, మంత్రిత్వ శాఖల గుర్తింపు కలిగిన త్రీటయుగ్ ఫౌండేషన్ , ఆస్తిత్వ ఈవెంట్స్ ꠰ మీడియా సంయుక్తంగా ఈ అవార్డును అందజేశాయి. ఈ సందర్భంగా మీర్ గియ్యాసుద్దిన్ మాట్లాడుతూ, ఈ అవార్డు తన బాధ్యతను మరింత పెంచిందని, దివ్యాంగుల అభ్యున్నతికి అహర్నిశలు కృషి చేస్తానని తెలిపారు. ఆయనకు పలువురు ప్రజాప్రతినిధులు, దివ్యాంగుల సంఘాల నాయకులు అభినందనలు తెలిపారు.

# ఫార్మాస్యూటికల్ పరిశోధనలో ఎస్.వి.నూకరాజుకు పీహెచ్.డీ.

**పటాన్‌చెరు, జూలై 16:(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**




దీర్ఘకాలిక వాపు సంబంధిత వ్యాధుల చికిత్స కోసం పరిశోధనను విజయవంతంగా పూర్తిచేసిన హైదరాబాదు లోని గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీ పరిశోధక విద్యార్థి శ్రీధరాల వి. నూకరాజును డాక్టరేట్ వరించింది. 'దీర్ఘకాలిక వాపు సంబంధిత వ్యాధుల చికిత్స కోసం, వాహకం ద్వారా పనిచేసే వినూత్నమైన స్థానిక (టాపికల్) టెరిఫ్లునోమైడ్ ఔషధ రూపాల అభివృద్ధి' అనే శీర్షికతో ఆయన అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న ఫార్మసీ అధ్యాపకుడు డాక్టర్ పవన్ కుమార్ గురువారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. డాక్టర్ నూకరాజు పరిశోధన, దైహిక దుష్ప్రభావాలను కనిష్ట స్థాయికి తగ్గిస్తూ, ఔషధాన్ని నేరుగా ప్రభావిత ప్రాంతానికి చేరవేసే లక్ష్యంతో, రుమటాయిడ్ ఆర్థరైటిస్, అటోపిక్ డెర్మటైటిస్ చికిత్స కోసం టెరిఫ్లునోమైడ్ యొక్క వినూత్న స్థానిక ఫార్ములేషన్లను అభివృద్ధి చేయడంపై దృష్టి సారించిందని తెలియజేశారు. ఈ అధ్యయనం, ఆశాజనకమైన చికిత్సా పనితీరుతో, సురక్షితమైన, లక్షిత, రోగికి అనుకూలమైన చికిత్సా పద్ధతులను అందిస్తూ, వ్యాధి-నిర్దిష్ట స్థానిక ఫార్ములే షన్లను విజయవంతంగా అభివృద్ధి చేసిందన్నారు. ఈ పరిశోధన భవిష్యత్ క్లినికల్ అభివృద్ధి, వాణిజ్యీకరణకు బలమైన సామర్థ్యాన్ని కూడా ప్రదర్శిస్తోందని, తద్వారా స్థానిక ఔషధ పంపిణీ పరిశోధనకు ఒక ముఖ్యమైన తోడ్పాటును అందిస్తుందని వివరిం ఓచారు. డాక్టర్ నూకరాజు సమర్పించిన సిద్ధాంత వ్యాసం పీహెచ్. డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం విశ్వవిద్యా లయం, హైదరాబాద్ అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, ఫార్మసీ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ జి.శివకుమార్, పలు విభాగాల అధిపతులు, సిబ్బంది పలువురు అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# బొంతపల్లి శ్రీ వీరభద్ర స్వామి ఆలయానికి కొత్త పాలకమండలి: దరఖాస్తుల స్వీకరణ



**గుమ్మడిదల, జూలై 16:(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**

సంగారెడ్డి జిల్లా, పటాన్‌చెరు నియోజకవర్గం పరిధిలోని గుమ్మడిదల మండలం బొంతపల్లిలోని ప్రసిద్ధ శ్రీ వీరభద్ర స్వామి దేవస్థానానికి నూతన పాలకమండలిని ఏర్పాటు చేసేందుకు రంగం సిద్ధమైంది. ఈ మేరకు ఎండోమెంట్స్ (దేవాదాయ) శాఖ తాజాగా నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ ప్రక్రియలో భాగంగా, ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులుగా బాధ్యతలు చేపట్టేందుకు ఆసక్తి గల భక్తుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నారు. అర్హులైన అభ్యర్థులు తమ దరఖాస్తులను ఈ నెల 20వ తేదీలోపు సంగారెడ్డిలోని దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ కార్యాలయంలో సమర్పించాల్సి ఉంటుందని అధికారులు తెలిపారు. 1987 నాటి 'అపాయింట్‌మెంట్స్ ఆఫ్ ట్రస్టీస్ రూల్స్' ప్రకారం ఈ నియామక ప్రక్రియ చేపట్టనున్నట్లు, స్థానిక పత్రికల్లో నోటిఫికేషన్ ప్రచురించాలని ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేసినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి వెల్లడించారు. భక్తులు మరియు ఆసక్తి గలవారు ఈ గడువులోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.



OFFICE OF THE COMMISSIONER
ENDOWMENTS DEPARTMENT, HYDERABAD

Rc.No.F4/16845/2024. Date: 15.07.2026.

Sub: Endowments Department – Sri Veerabhadra Swamy Temple, Bonthapally Village, Gummadidala Mandal, Sanga Reddy District – Constitution of Trust Board – Request for issuance of notification - Government Orders Communicated - Regarding.

Ref: Memo No.27445/Endts-II/A2/2026, Date: 15.07.2026, from the Government of Telangana, Revenue (Endowments-II) Department.

ॐ ॐ ॐ ॐ

A copy of the Government Memo received vide the reference cited is herewith communicated to the Assistant Commissioner, Endowments Department, Medak, and the Executive Officer, Sri Veerabhadra Swamy Temple, Bonthapally Village, Gummadidala Mandal, Sanga Reddy District, with a request to take necessary action for publication of the said notification in a local language newspaper, as envisaged under the proviso to Rule (4) of the Appointments of Trustees Rules, 1987, and to furnish a copy of the newspaper publication to this office.

Sd /- K.Jyothi
Additional Commissioner

// F.B.O //

Deputy Commissioner (S)

Encl: As above

To:-

1. The Assistant Commissioner, Endowments Department, Medak.
2. The Executive Officer, Sri Veerabhadra Swamy Temple, Bonthapally Village, Gummadidala Mandal, Sanga Reddy District (through Sl.No.01).

Copy to:-

3. The Deputy Commissioner, Endowments Department, Hyderabad.
4. Spare.

# అమీన్‌పూర్ మండలంలో ఓటరు జాబితా ప్రత్యేక సవరణ

**-: క్షేత్రస్థాయిలో పరిశీలించిన బి ఆర్ ఎస్ సీనియర్ నాయకుడు మాణిక్ యాదవ్**





**అమీన్‌పూర్, జూలై 16:(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**

భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు చేపట్టిన ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని ప్రముఖ బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు మాణిక్ యాదవ్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అమీన్‌పూర్ మండల పరిధిలోని ఐలాపూర్ తండా పోలింగ్ కేంద్రం వద్ద జరుగుతున్న పనులను ఆయన పర్యవేక్షించి, అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మాణిక్ యాదవ్ పార్టీ శ్రేణులను ఉద్దేశించి మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. మన పార్టీ అధినేత కె.సి.ఆర్ ఆశయాలకు అనుగుణంగా, హరీష్ రావు మరియు కె.టి.ఆర్ మార్గదర్శకత్వంలో ప్రతి కార్యకర్త బాధ్యతగా పనిచేయాలని ఆయన కోరారు. ప్రజాస్వామ్య ప్రక్రియలో ఓటు హక్కు నమోదు అత్యంత కీలకమని, దీనిని విజయవంతం చేయడంలో పార్టీలోని ప్రతి నాయకుడు, కార్యకర్త క్రియాశీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయండి: మాణిక్ యాదవ్"పార్టీకి ఆయువుపట్టు కార్యకర్తలే. కె.సి.ఆర్ నాయకత్వంలో మనం ప్రజా క్షేత్రంలో ఎలాగైతే పోరాడుతున్నామో, ఓటరు నమోదు కార్యక్రమంలో కూడా అంతే ఉత్సాహంతో పాల్గొని, అర్హులైన ప్రతి పౌరుడిని ఓటరు జాబితాలో చేర్చాలి. హరీష్ రావు , కె.టి.ఆర్ ఎప్పుడూ ప్రజల పక్షాన నిలబడమని చెబుతుంటారు. వారి స్ఫూర్తితో ప్రతి ఇంటికి వెళ్లి, కొత్త ఓటర్ల నమోదును, మార్పులు-చేర్పులను పూర్తి చేయించడం మన బాధ్యత," అని మాణిక్ యాదవ్ పేర్కొన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థను మరింత బలోపేతం చేసే దిశగా ప్రతి ఒక్కరూ ఈ కార్య క్రమంలో భాగస్వాములు కావాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలను తప్పకుండా పరిష్కరిస్తాం

- ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు
- మంత్రిని కలిసిన టీడబ్ల్యూజేఎఫ్ నేతలు



**హైదరాబాద్,జూలై, 16( మెదక్ టుడే న్యూస్)**
రాష్ట్రంలోని జర్నలిస్టులు ఎన్నో సంవత్సరాలుగా ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. జర్నలిస్టుల సంక్షేమం, వృత్తిపరమైన భద్రతకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని ఆయన పేర్కొన్నారు.గురువారం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య నేతృత్వంలోని ప్రతినిధి బృందం మంత్రి శ్రీధర్ బాబు ను హైదరాబాద్ లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి “టీడబ్ల్యూజేఎఫ్ మీడియా డైరీ” ని అందజేసింది.
ఈ సందర్భంగా ఫెడరేషన్ రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న పలు కీలక సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లింది. చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న జర్నలిస్టుల సంక్షేమ అంశాలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి, త్వరితగతిన పరిష్కారానికి చర్యలు చేపట్టాలని మామిడి సోమయ్య విజ్ఞప్తి చేశారు.దీనికి స్పందించిన మంత్రి శ్రీధర్ బాబు, జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం సానుకూలంగా పరిశీలిస్తుందని, ముఖ్యమంత్రితో చర్చించి వీలైనంత త్వరగా పరిష్కార మార్గాలను అన్వేషిస్తామని హామీ ఇచ్చారు. ప్రజాస్వామ్యంలో జర్నలిస్టుల పాత్ర అత్యంత కీలకమని, వారి సంక్షేమం పట్ల ప్రభుత్వం బాధ్యతాయుతంగా వ్యవహరిస్తుందని ఆయన అన్నారు.
ఈ కార్యక్రమంలో టీడబ్ల్యూజేఎఫ్ ప్రతినిధులు కుంచెం శ్రీనివాస్, వి. రవికుమార్, పర్కాల సమ్మయ్య గౌడ్, చొల్లేటి బ్రహ్మచారి, ఎం.రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# చేగుంట పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు, ఐపీఎస్

- విధుల్లో అప్రమత్తతతో పాటు క్రమశిక్షణ పాటించాలి
- పెండింగ్ కేసుల దర్యాప్తును వేగవంతం చేయాలి
- సీసీ కెమెరాలు నిరంతరం పనిచేసేలా చర్యలు తీసుకోవాలి





**చేగుంట జులై 16 మెదక్ టుడే న్యూస్**
మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు, ఐపీఎస్ గురువారం చేగుంట పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లో నిర్వహిస్తున్న రికార్డులు, కేసుల దర్యాప్తు పురోగతి, సీసీ కెమెరాల పనితీరు, రిసెప్షన్ విధులు తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు.పెండింగ్‌లో ఉన్న కేసులను నాణ్యతతో, వేగవంతంగా దర్యాప్తు పూర్తి చేసి బాధితులకు త్వరితగతిన న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రతి కేసులో శాస్త్రీయ ఆధారాలు సేకరించి చట్టబద్ధంగా దర్యాప్తు నిర్వహించాలని సూచించారు.పోలీస్ స్టేషన్‌లోని రిసెప్షన్ విధులను పరిశీలించిన ఎస్పీ, స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదుదారుని మర్యాదపూర్వకంగా స్వాగతించి, వారి ఫిర్యాదులను వెంటనే నమోదు చేసి, చట్టప్రకారం సత్వర చర్యలు చేపట్టాలని సూచించారు. బాధితులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పోలీసు సేవలు అందించాలని ఆదేశించారు.స్టేషన్ పరిధిలోని శాంతిభద్రతల పరిస్థితిని సమీక్షించిన ఎస్పీ, రాత్రి గస్తీని మరింత పటిష్ఠం చేయాలని, నేరాల నియంత్రణకు సీసీ కెమెరాల వినియోగాన్ని మరింత పెంచాలని సూచించారు. స్టేషన్ పరిధిలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు నిరంతరం పనిచేసేలా పర్యవేక్షించాలని, పనిచేయని కెమెరాలను వెంటనే మరమ్మతులు చేయించి నిఘా వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని ఆదేశించారు. రోడ్డు ప్రమాదాల నివారణ కోసం డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు నిరంతరం నిర్వహించాలని సూచించారు. అనంతరం పోలీసు సిబ్బందితో సమా వేశమైన ఎస్పీ, విధి నిర్వహణలో క్రమశిక్షణ, నిజాయితీ, ప్రజల పట్ల మర్యాదతో వ్యవహరించాలని సూచించారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదును వెంటనే స్వీకరించి, చట్టప్రకారం పారదర్శకంగా విచారణ నిర్వహించి సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకో వాల ని ఆదేశించారు.ఈ సందర్భంగా ఎస్పీ వెంట సీఐలు రాజా శేఖర్ రెడ్డి, సైదా, ఎస్ఐ చైతన్య కుమార్ రెడ్డి, పోలీసు సిబ్బంది ఉన్నారు.

# మరీచకోట్‌కు చేరువలో ఘటన- కొనసాగుతున్న సహాయక చర్యలు-



**ఒడిశా** గురువారం ప్రారంభమైన జగన్నాథుని రథయాత్రలో అపశ్రుతి జరిగింది. యాత్ర ప్రారంభమైన కొద్దిసేపటికే తొక్కిసలాట జరిగింది. ఈ ఘటనలో ఒకరు మృతి చెందగా, అనేక మంది గాయపడ్డారు. అయితే, మృతులకు సంబంధించిన వివరాలు ఇంకా తెలియరాలేదు. భక్తుల రద్దీ విపరీతంగా పెరగడంతో గందరగోళ పరిస్థితి నెలకొందని, ఈ నేపథ్యంలో గ్రాండ్ రోడ్ వద్ద ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. తొక్కిసలాట జరిగిన సమయంలో దాదాపు 120 మందికి శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు పడినట్లు ప్రాథమిక సమాచారం. ప్రత్యేక సహాయ యూనిట్-ా=ఖ బృందాలు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టాయి. అస్వస్థతకు గురైన భక్తులను చికిత్స నిమిత్తం పూరీ మెడికల్ ఆసుపత్రికి తరలించాయి. పరిస్థితిని తాము నిశితంగా గమనిస్తున్నామని ఉత్సవానికి హాజరవుతున్న యాత్రికుల భద్రతను పర్యవేక్షించేందుకు అత్యవసర ప్రతిస్పందన చర్యలను ముమ్మరం చేశామని అధికారులు వెల్లడించారు.
పూరీకి చేరుకున్న 2 లక్షల మంది భక్తులుమరోవైపు, పూరీలో వార్షిక రథ యాత్రను రాజు దివ్యసింగ్ దేవ్ ‘ఛెరా పహన్‌రా’ కార్యక్రమాన్ని నిర్వహించారు. సంప్రదాయం ప్రకారం వెండి పల్లకిలో ఆలయానికి చేరుకున్న రాజు రథాలపై ఆసీనులైన దేవుళ్లకు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం పూజారులు మంత్రోచ్చారణ చేస్తుండగా ఆయన జగన్నాథ స్వామి, బలభద్రుడు, సుభద్ర రథాలపై బంగారు చీపురుతో ఊడ్చే క్రతువును నిర్వహించారు. శ్రీక్షేత్ర గోవర్ధన పీఠానికి చెందిన జగద్గురు శంకరాచార్యులు దివ్య రథాలపై ఉన్న దేవతామూర్తులను దర్శించుకున్నారు. అనంతరం లక్షలాది భక్తుల జయజయ ధ్వానాల నడుమ రథయాత్ర సాగింది. స్వామివారి రథం లాగేందుకు భక్తులు పోటీపడ్డారు. లక్షలాదిగా వచ్చిన భక్తులతో పూరీ గ్రాండ్ రోడ్డు పూర్తిగా నిండిపోయింది.ఓ వైపు జోరుగా వర్షం కురుస్తున్న దాన్ని లెక్కచెయకుండా, భగవంతుని దర్శనం కోసం దాదాపు 2లక్షల మంది భక్తులు పూరీకి చేరుకున్నారు. ఆలయ ప్రాంగణంలో ఒడిస్సీతోపాటు వివిధ కళాకారులు చేస్తున్న సంప్రదాయ నృత్యాలు ఆకట్టుకుంటున్నాయి. బుధవారం పూరీలో ఏకంగా 143 మిల్లీ మీటర్లకు పైగా వర్షం కురిసింది. గురువారం ఉరుములతో కూడిన జల్లులు కురిసే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. అయిప్పటికీ ఉత్సవాలకు ఆటంకం కలగకుండా, రథాలు సాగే రహదారిలో నీరు నిలవకుండా చర్యలు చేపట్టారు. పూరీ గజపతి మహారాజు దివ్యసింగ్ దేవ్ సంప్రదాయబద్ధంగా బంగారు చీపురుతో రథాలను శుభ్రం చేసిన అనంతరం సాయంత్రం 4గంటలకు భక్తులు రథాల్ని లాగడం ప్రారంభించారు. రెండున్నర కిలోమీటర్ల దూరంలో ఉన్న తీర గస్తీ దళాలకు చెందిన 13 వేల మంది సిబ్బందితో పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు చేశారు.
భక్తులను ఆకట్టుకుంటోన్న జగన్నాథుని సైకత శిల్పంఇదిలా ఉండగా, పూరీ జగన్నాథుడి రథయాత్ర సందర్భంగా ప్రముఖ సైకత శిల్పి, పద్మశ్రీ అవార్డు గ్రహీత సుదర్శన్ పట్నాయక్ రూపొందించిన జగన్నాథుని సైకత శిల్పం ఆకట్టుకుంటోంది. ఈయన ఒడిశాలోని పూరీ తీరంలో జగన్నాథుడి రూపాన్ని అందంగా తీర్చిదిద్దారు. ప్రధాన శిల్పం చుట్టూ ఇసుకతో దాదాపు 100 చిన్న రథాలను రూపొందించారు. లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో చోటు సంపాదించడమే లక్ష్యంగా ఆయన ఈ సైకత శిల్పాన్ని రూపొందించారు.ఈ కళాఖండాన్నిదాదాపు 800 ఇసుక బస్తాలను ఉపయోగించి సుమారు 2 వేల 500 చదరపు అడుగుల విస్తీర్ణంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా తీర్చిదిద్దారు.గుజరాత్‌లో వేలాది మంది భక్తులుఇక, గుజరాత్‌లోని రాజ్‌కోట్‌లోని భగవాన్ జగన్నాథుని 19వ రథయాత్ర అంగరంగవైభవంగా జరుగుతోంది. ఆషాఢ శుద్ధ విదియ పర్వదినాన్ని పురస్కరించుకుని ఈ ఉత్సవాలు జరుగుతున్నాయి. రాజ్‌కోట్‌లోని ప్రసిద్ధ మోకాజీ సర్కిల్ వద్ద ఉన్న జగన్నాథ ఆలయం నుంచి వేలాది మధ్య భక్తుల జయజయధ్వానాల మధ్య రథయాత్ర ప్రారంభమైంది. జగన్నాథ స్వామి, బలభద్రుడు, సుభద్రా దేవి విగ్రహాలకు ప్రత్యేక పూజలు చేసి మంగళ హారతలు ఇచ్చారు. రథయాత్రలో అఘోర వేషధారణలోని కళాకారుల ప్రదర్శన కట్టిపడేసింది. శివుని సాంప్రదాయ వేషధారణలో మరికొంత మంది నందిపై కూర్చుని రథయాత్రను అనుసరించారు.

# రెడ్డిపల్లిలో గ్రామసభ భూభారతి భూముల రీ-సర్వేపై అవగాహన





**చేగుంట జూలై 16 మెదక్ టుడే న్యూస్**
చేగుంట మండలం రెడ్డిపల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ శంభుని నర్సింలు అధ్యక్షతన గ్రామసభ భూభారతి భూముల రీ-సర్వేలిపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డిప్యూటీ ఎమ్మార్వో రమేష్,ఏ డి ఏ కిషన్,మండల సర్వేయర్ మొగిలయ్య,హాజరై రైతులకు భూభారతి పథకంపై అవగాహన కల్పించారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి కార్యక్రమంలో భాగంగా డ్రోన్ల సహాయంతో భూముల రీ-సర్వే చేసి, ప్రతి భూ కమతానికి డిజిటల్ మ్యాప్ తయారు చేసి, భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం చూపనున్నట్లు అధికారులు వివరించారు.రీ-సర్వే ప్రక్రియ, సరిహద్దుల గుర్తింపు, కొత్త పాస్‌పుస్తకాల జారీ, భూ రికార్డుల ప్రక్షాళన వంటి అంశాలపై రైతులకు పూర్తి వివరాలు అందించారు. సర్వే సమయంలో రైతులందరూ తమ పొలాల వద్ద అందుబాటులో ఉండి, ఆధారాలు చూపించి సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా గ్రామంలోని రైతులు తమ భూ సమస్యలను, సందేహాలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. వచ్చిన దరఖాస్తులను పరిశీలించి త్వరగా పరిష్కరిస్తామని అధికారులు హామీ ఇచ్చారు.కార్యక్రమంలో ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ కార్యదర్శి, రెవెన్యూ సిబ్బంది, రైతులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజల సేవకుడు పులి శివకుమార్ గౌడ్..

## - కోప్పాడి ఫణి రాజు



**(కూకట్ పల్లి**
బాలనగర్ డివిజన్ అధ్యక్షునిగాఎన్నికైన పులి శివ కుమార్ గౌడ్ ని సన్మానించిన,కోప్పాడి ఫణి రాజు మిత్ర బృందం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పులి శివకుమార్ గౌడ్ బాలనగర్ డివిజన్ అధ్యక్షుని ఎన్నికైనందుకు ప్రజల కోసం నిరంతరం ప్రజా సేవకుడుగా డివిజన్లో పలు అభివృద్ధి పనుల కోసం కాంగ్రెస్ పార్టీలో చురుకైన కార్యకర్తగా పేరు తెచ్చుకున్నటువంటి నాయకుడు శివకుమార్ గౌడ్ అని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం శేర్లింగంపల్లి యువజన విభాగం అధ్యక్షులు సుధాకర్ ముదిరాజ్, కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం సినీ నాయకులు కోప్పాడి ఏడుకొండలు,ఏసుబాబు ముదిరాజ్, రాము ముదిరాజ్, రాము, గురువా, కర్రె వాసు, కొప్పాడి జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 18న జరిగే యువ సంగ్రామ సదస్సుకు భారీగా తరలిరావాలని పిలుపు

**-గూడెం మహిపాల్ రెడ్డి తనయుడు గూడెం విక్రమ్ రెడ్డి**



**(జిన్నారం మున్సిపల్**
జిన్నారం మున్సిపల్ కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షుడు రామకృష్ణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరై ఈనెల 18న జరగబోయే యువ సంగ్రామ సదస్సుకు యువ నాయకులు గూడెం విక్రమ్ రెడ్డి గారు దిశా నిర్దేశం చేశారు.జిన్నారం మున్సిపల్ నుండి యువత భారీగా తరలివచ్చి సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నాయి కోటిరాజేష్ విద్యార్థి విభాగం నియోజకవర్గ అధ్యక్షుడు చెన్న రెడ్డి,బిఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకులు మిరాజ్ ఖాన్ ,కౌన్సిలర్లు, యువజన విభాగం సభ్యులు ,పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..

# హైదరాబాద్ మెట్రో రెండో దశ - కాగితాల్లో తప్ప క్షేత్రస్థాయిలో పడని ముందడుగు



**హైదరాబాద్:** నగర ప్రజల జీవనాడి మెట్రో మొదటిదశ పూర్తయిన 2020 ఫిబ్రవరి తర్వాత రెండోదశకు సంబంధించి వ్యవహారం నత్తనడక తీరును తలపిస్తోంది. వ్యవహారమంతా కాగితాల్లో తప్ప క్షేత్రస్థాయిలో ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య ఈ వ్యవహారం ఒక బంతి ఆటలా మారింది. గత బీఆర్ఎస్ ప్రభుత్వం, ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం రెండోదశ డీపీఆర్(సమగ్ర ప్రాజెక్టు నివేదిక)లను దిల్లీకి పంపగా కొర్రీలు వేస్తూ కేంద్ర ప్రభుత్వం నాలుగేళ్లుగా సాగదీస్తోంది. ఒకసారి మెట్రోలైట్(ఈ-బీఆర్టీఎస్), మరోసారి ర్యాపిడ్ రైల్ ట్రాన్సిట్ సిస్టమ్ (ఆర్ఆర్టీఎస్) అంటూ సమయం వృధా చేస్తోందనే విమర్శలు వినపడుతున్నాయి.నాడు జాప్యం : మొదటిదశ మెట్రో పూర్తి కావొస్తుండంతో రెండోదశ ప్రతిపాదనలను కేంద్రానికి పంపేందుకు గత బీఆర్ఎస్ ప్రభుత్వం తాత్సారం చేసింది. రెండోదశలో నాగోల్ నుంచి ఎల్బీనగర్ 5 కిలో మీటర్లు, లక్డీకాపూల్ నుంచి గచ్చిబౌలి-కొండాపూర్-మియాపూర్ చౌరస్తా(పాత మెట్రోని కలుపుతూ), బీహెచ్ఈఎల్ వరకు 26 కిలో మీటర్లను ప్రతిపాదించారు. డీపీఆర్లు సిద్ధమైనా నాడు కేబినెట్ ఆమోదానికే బీఆర్ఎస్ ప్రభుత్వం నెలల తరబడి సమయాన్ని తీసుకుంది. ఎన్నికలు సమీపించడంతో హుటాహుటిన 2022 చివరలో కేంద్రానికి డీపీఆర్లను పంపారు. 2023లో సవరించిన డీపీఆర్లను కూడా రాష్ట్ర ప్రభుత్వం పంపింది. రెండు మార్గాలు కలిపి నాటి అంచనా వ్యయం రూ.8,453 కోట్లుగా చూపారు. అనుమతి ఇవ్వాలని కేంద్రాన్ని పలుమార్లు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కోరింది. ఈ మార్గంలో ప్రయాణికులు లేరని కేంద్రం అనుమతి పెండింగ్లో పెట్టిందని అధికారులు చెబుతున్నారు. తెరమీ దకు కొత్తగా మెట్రోలైట్ : రూ. 6,250 కోట్ల అంచనా వ్యయంతో రాయదుర్గం నుంచి శంషాబాద్ విమానాశ్రయానికి 31 కిలోమీటర్ల మార్గానికి మాజీ సీఎం కేసీఆర్ 2022 డిసెంబరు 9న శంకుస్థాపన చేశారు. దీనికి కేంద్రం నుంచి అనుమతి లభించలేదు. ప్రత్యామ్నాయంగా మెట్రోలైట్ను కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించింది. దీంతో కేపీ హెచ్బీ నుంచి కోకాపేట వరకు మెట్రో లైట్(ఎలివెట్-బస్ ర్యాపిడ్ ట్రాన్సిట్ సిస్టమ్)ను కొత్తగా తెరమీదకు తీసుకొచ్చారు. ఈ ప్రతిపాదనలను కేంద్రం పక్కన పెట్టేయడం గమనార్హం.నేడు వెంటపడుతున్నా : కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పగ్గాలు చేపట్టి రెండోదశ మెట్రో విస్తరణలో పలు మార్పులు, చేర్పులను చేసింది. తొలుత ఐదు కారిడార్ల డీపీఆర్లను కేంద్రానికి 2024లో సమర్పించారు. బడ్జెట్ పెట్టి నిధులు కేటాయించాలని కోరారు. ఇందులో పాతబస్తీ మెట్రో కూడా కలిసే ఉంది. అనుమతి రాకముందే ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి 2024 మార్చి 8న శంకుస్థాపన కూడా చేశారు. ఫోర్త్సిటీ(భారత్ ఫ్యూచర్ సిటీ)తో ప్రజల డిమాండ్ల మేరకు శామీర్పేట, మేడ్చల్ కారిడార్లను కలిపి మరో మూడు కారిడార్లను జోడించారు. ఫోర్త్సిటీకి మెట్రో రెండోదశ నుంచి మినహాయించాలని కేంద్రం సూచించడంతో దానిని మూడోదశకు చేర్చారు. ఒకే యాజమాన్యం కిందనే మెట్రోరైలు ఉండాలని సూచించడంతో మెట్రోరైలు మొదటిదశకు సంబంధించి ప్రైవేట్ సంస్థ ఎల్అండ్టీ నుంచి పూర్తి వాటాను కొనుగోలుకు తెలంగాణ ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుంది. ప్రత్యామ్నాయాలు తెర పైకి : మెట్రో ప్రత్యామ్నాయంగా ర్యాపిడ్ రైల్ ట్రాన్సిట్ సిస్టమ్(ఆర్ఆర్టీఎస్) పరిశీలించాలని తెలంగాణ ప్రభుత్వాన్ని కేంద్ర ప్రభుత్వం కోరింది. దీని వల్ల భారీగా ఖర్చు తగ్గుతుందని సూచించింది. కిలోమీటర్కు ఒక స్టేషన్ ఉండే సిటీలో ర్యాపిడ్ రైల్ ఎలా సాధ్యమని రాష్ట్ర ప్రభుత్వం చెబుతోంది. మెట్రో రెండోదశ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ జాయింట ప్రాజెక్ట్గా ఉంటే వేర్వేరు యాజమాన్యాలు అవుతాయి. సమస్య తలెత్తకుండా రెండోదశను సైతం రాష్ట్ర ప్రభుత్వమే సొంత నిధులతో చేపడుతుందని దానికైనా అనుమతి ఇవ్వాలని కోరుతోంది.

# సైబర్ బాధితులకు డబ్బు రీఫండ్ మరింత సులభతరం



**హైదరాబాద్** సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడి డబ్బు పోగొట్టుకున్న బాధితులకు ఉపశమనం కలిగించేలా తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బుధవారం ఒక ప్రకటన విడుదల చేసింది. ఈ తరహా సైబర్ మోసాలకు గురైన బాధితులు వారి సొమ్మును తిరిగి పొందేందుకు ఏర్పాటు చేసిన నేషనల్ సైబర్క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ (ఎన్సీఆర్పీ)ను మరింత సులభతరం చేసినట్లు వివరించింది. ఇకపై సైబర్ నేరాలకు గురైన బాధితులు వారి అభ్యర్థనలను మనీ రిస్టోరేషన్ మాడ్యూల్ (ఎంఆర్ఎం)లోనే నమోదు చేసుకో వాలని సైబర్ సెక్యూరిటీ బ్యూరో సంచాలకులు శిఖా గోయల్ వెల్లడించారు. దీని ద్వారా బాధితులకు వేగంగా రీఫండ్ చేయొచ్చని తెలిపారు. బాధితులకు వెంటనే చెల్లించేలా : ప్రస్తుతం చాలా మంది సైబర్ బాధితులు సకాలంలో ఎన్సీఆర్పీలో ఫిర్యాదు చేస్తున్నారు. దీని ద్వారా ఆ కాజేసిన సొమ్ము నేరగాళ్ల ఖాతాలో జమ కాకుండా ఇన్వెస్టిగేటివ్ అధికారులు దాదాపుగా అడ్డుకోగలుగుతున్నా రు. అయితే, గతంలో ఇలా జప్తు చేసిన డబ్బును తిరిగి బాధితులకు చెల్లించే ప్రక్రియ న్యాయస్థానం ద్వారా జరిగేది. దీనికి చాలా సమయం పట్టేది. ఇందుకు పరిష్కారంగా ఎన్సీఆర్పీని తీసుకొచ్చారు. ఇప్పుడు ఈ పోర్టల్ను మరింత సులభతరం చేసేలా మనీ రిస్టోరేషన్ మాడ్యూల్ (ఎంఆర్ఎం)ను కూడా అందుబాటులోకి తీసుకొచ్చారు. ఇందులోనే పొందుపరచాలి : సైబర్ బాధితులు పోర్టల్లో ఫిర్యాదు చేసిన తర్వాత చేయాల్సిన ప్రక్రియ గురించి శిఖా గోయల్ వివరించారు. బాధితుల సొమ్ము నేరగాళ్ల ఖాతాల్లోకి చేరేకుండా, ఆ లావాదేవీని నిలిపివేసిన (ఫ్రీజ్) సందర్భంలో ఎంఆర్ఎంలో మాత్రమే వారి వివరాలు పొందుపరచాలని ఆమె సూచించారు. దీనిపై మరిన్ని సందేహాలు నివృత్తి చేసుకోవానుకుంటే పరిధి పోలీస్? స్టేషన్?నుగానీ లేదా కేసు దర్యాప్తు అధికారినిగానీ సంప్రదించాలన్నారు.?

# గ్యాంగ్ రేప్ కేసులో జగిత్యాల కోర్టు సంచలన తీర్పు.



**జగిత్యాల:** సభ్యసమాజం తలదించుకునేలా మైనర్ బాలికపై జరిగిన సామూహిక లైంగిక దాడి కేసులో జగిత్యాల జిల్లా ఫాస్ట్ ట్రాక్ స్పెషల్ సెషన్స్ కోర్టు అత్యంత కీలకమైన తీర్పును వెలువరించింది. ఈ అమానవీయ ఘటనకు పాల్పడిన ఐదుగురు కామాంధులను దోషులుగా నిర్ధారిస్తూ.. వారికి జీవితఖైదు శిక్ష వేసింది. అలాగే ఒక్కొక్కరికీ రూ.20 వేల జరిమానాను కూడా వేసింది. అంతేకాకుండా బాధిత బాలికకు రూ.12 లక్షల నష్ట పరిహారాన్ని ప్రభుత్వం అందజేయాలని ఆదేశాలు జారీ చేసింది. ఆ పూర్తి వివరాలు మీకోసం.పోలీసు రికార్డులు, కోర్టు వివరాల ప్రకారం.. మెట్పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో 2020 అక్టోబర్ నెలలో ఒక బాలికపై ఐదుగురు వ్యక్తులు అత్యంత దారుణంగా సామూహిక లైంగిక దాడికి పాల్పడ్డారు. ఈ ఘటన అప్పట్లో ఉమ్మడి కరీంనగర్ జిల్లావ్యాప్తంగా తీవ్ర కలకలం రేపింది. బాధితురాలి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు అప్పటి మెట్పల్లి సబ్ ఇన్స్పెక్టర్ సదాకర్ రంగంలోకి దిగి నిందితులైన 22 ఏళ్ల లోకిని రాజేశ్, 21 ఏళ్ల దారంగుల సాయికుమార్, 19 ఏళ్ల మొగిలిపాక అనిల్, 19 ఏళ్ల కుంచెపు శివ, 22 ఏళ్ల కుంచెపు వెంకటేశ్లపై పోక్సో చట్టంతో పాటు పలు కఠిన సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. నిందితులందరినీ అరెస్ట్ చేసి రిమాండ్కు తరలించారు.

# సర్ ప్రక్రియలో వేధిస్తున్న మారు పేరు ముప్పు




**హైదరాబాద్ :** ప్రస్తుతం రాష్ట్రంలో నడుస్తున్న సర్ ప్రక్రియ పలువురు ఓటర్లకు తలనొప్పి తెచ్చిపెడుతోంది. ప్రధానంగా సింగరేణిలో దశాబ్దాల కింద మారు పేరుతో ఉద్యోగంలో చేరి, ప్రస్తుతం జీవించి ఉన్న వారిలో చాలా మంది ఓటు హక్కు కోల్పో యే ప్రమాదం నెలకొంది. ఇలా పేరు మార్చు కొని కొలువు చేసి, పదవీ విరమణ పొంది తమ స్వగ్రామాల్లో ఉంటూ సొంత పేరుతో చెలామణి అవుతున్న వారితో పాటు వారి కుటుంబ సభ్యుల ఓటు హక్కు గల్లంతయ్యే ప్రమాదం ఏర్పడింది. సుమారు పాతిక వేల మంది వరకు : 1970 నుంచి 1990 మధ్య కాలంలో టెక్నాలజీ అంతలా అభివృద్ధి చెందలేదు. ఈ సమయంలో సింగరేణిలో జనరల్ మేనేజర్ (జీఎం) స్థాయిలోనే ఉద్యోగాలు కల్పించే వెసలుబాటు ఉండేది. దీంతో అక్కడ చాలా మంది ఇతరుల పేర్ల మీద కొలువుల్లో చేరారు. సింగరేణిలో ఉద్యోగుల సంఖ్య 2001 నాటికి లక్ష మందికిపైనే. ప్రస్తుతం ఇది 40 వేలకు తగ్గిపోయింది. పదవీ విరమణ పొందిన వారిలో ప్రస్తుతం 10 వేల మంది జీవించి ఉండగా, వారి కుటుంబ సభ్యులతో కలిపి 25 వేలకు చేరుతోంది.పేర్లు ఎందుకు మార్చుకున్నారంటే : అప్పట్లో బొగ్గు టబ్బుల చక్రాలు, ఇసుక బస్తాలు ఎత్తడం, పరుగు పందెం వంటి పద్ధతుల ద్వారా వేల సంఖ్యలో సింగరేణి కొలువుల్లో చేరారు. ఆ కాలంలో గని ప్రమాదాలు ఎక్కువగా జరిగేవి. దీంతో చాలా మంది పని చేసేందుకు మొగ్గు చూపేవారు కాదు. అయితే, ఎంప్లాయ్?మెంట్ కార్డు ఉన్నవారికి డబ్బు చెల్లించి ఇతరులు దాన్ని వినియోగించుకున్నారు. ఈ క్రమంలో ఆ కార్డులోని పేరు మీదనే చాలా మంది గనిలో ఉద్యోగాల్లోకెక్కారు. దీనికి తోడు అప్పుడు జీఎంల స్థాయిలో ఉద్యోగ నియామకం ఉండటం వల్ల డబ్బులు తీసుకొని వారికి తెలిసిన వారిని, బంధువులను నియమించారు. ఈ విధంగా కార్డులోని మారు పేర్లతో చేరినవారు ఉద్యోగంలో కొనసాగినంత వరకూ అదే పేరుతోనే పని చేశారు.2002 నాటి ఓటరు జాబితా కోసం : సాధారణంగా కోల్?బెల్ట్?లో ఒక చోటు నుంచి మరో ప్రాంతానికి బదిలీలు జరుగుతుంటాయి. ఇలా చాలా మంది అధికారులు, శ్రామికులు ఒక జిల్లా నుంచి మరో జిల్లాకు ట్రాన్స్?ఫర్? అయ్యారు. ఇప్పుడు వారు 2002 నాటి ఓటరు జాబితా ఎక్కడ దొరుకుతుందో తెలియక ఎంతో అవస్థ పడుతున్నారు. చదువుకున్నవారితో పాటు విద్యావంతులైన పిల్లల సహాయం ద్వారా పలువురు 2002 నాటి జాబితాను ఆన్?లైన్?లో పొందగలిగారు. అయినా చాలా మందికి సర్ సమాచారం అందకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చిరునామా మారిన వారి వివరాలు బీఎల్?ఓలకు తెలియక ఆచూకీ కోసం వారు ఇబ్బంది పడుతున్నారు.'అసలు పేరు రాసే అవకాశం లేదు' : కరోనా సమయంలో రమణయ్య (పేరు మార్చాం) అనే ఓ విశ్రాంత ఉద్యోగి చనిపోయారు. ఈయన గతంలో మారు పేరుతో గనిలో ఉద్యోగం చేశారు. ఈయనకు ముగ్గురు కుమారుల్లో మెడికల్ ఇన్వాలిడేషన్ ద్వారా ఒకరికి కొలువు ఇప్పించారు. తండ్రి మారు పేరుతో ఉన్న ఇంటిపేరుతోనే కుమారుడు కూడా తన పేరును కొనసాగించి ఉద్యోగంలో చేరాడు. తమ తండ్రి అసలు పేరుతో చెలామణి అవుతున్న మిగితా ఇద్దరు కుమారులకు ఇప్పుడు సమస్యగా ఎదురైంది. 2002 తమ తండ్రి పేరు ప్రకారం ఇప్పుడు సర్ జాబితాలో నింపడానికి పోయిందని వారిద్దరు వాపోతున్నారు.

# బలవంతంగా హిందూ సంస్కృతిపై దాడి చేస్తున్నారు



హైదరాబాద్, జులై 16 (: భాగ్యనగరంలోని పాతబస్తీ సైదాబాద్లో ఉన్న సక్సెస్ స్కూల్లో రెండోతరగతి చదువుతున్న ఓ హిందూ విద్యార్థికి హోమ్వర్క్లో కల్మా, సూరహ్ ఫాతిహా చదివి రావాలని స్కూల్ డైరీలో రాశారు. ఈ విషయాన్ని కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ తీవ్రంగా ఖండించారు. కొంతమంది బలవంతంగా హిందూ సంస్కృతిపై దాడి చేస్తున్నారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సైదాబాద్ సక్సెస్ స్కూల్ యాజమాన్యం తీరుపై ధ్వజమెత్తారు.సెక్యూలర్ సంఘాలు ఎందుకు నోరు మెదపట్లేదు.. (గురువారం) హైదరాబాద్ వేదికగా మీడియాతో బండి సంజయ్ మాట్లాడారు. కల్మా సూరహ్ ఫతే చదవాలని హుకుం జారీ చేయడం దుర్మార్గమని పేర్కొన్నారు. సోకాల్డ్ సెక్యూలర్ సంఘాలు ఎందుకు ఈ విషయంపై నోరు మెదపడం లేదు? అని ప్రశ్నించారు. హిందూ సమాజమంతా ముక్తకంఠంతో ఈ విషయాన్ని ఖండించాలని అన్నారు. సైదాబాద్ సక్సెస్ స్కూల్ యాజమాన్యంపై వెంటనే రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. చూసీ చూడనట్లుగా వ్యవహరిస్తే... తెలంగాణ అంతటా ఇదే సంస్కృతి విస్తరించే ప్రమాదం ఉందని హెచ్చరించారు. మజ్లిస్ నాయకులపై చర్యలు తీసుకోవాల్సిందే.. ఆటోడ్రైవర్ భరత్ను వేధించిన పోలీసులు, మజ్లిస్ నాయకులపై తక్షణమే చర్యలు తీసుకోవాల్సిందేనని బండి సంజయ్ డిమాండ్ చేశారు. భరత్ రాసిన దాంట్లో తప్పేముంది? అని ప్రశ్నించారు. హిందువుల గురించి ఉర్దూలో ఆటోల్లో, గోడలపై రాసుకున్న వారిపై ఎందుకు కేసులు పెట్టడం లేదు? అని నిలదీశారు. వాళ్లకో న్యాయం?, భరత్కు ఇంకో న్యాయమా? అని ప్రశ్నల వర్షం కురిపించారు. తెలంగాణలో రాబోయే ఎన్నికల్లో బీజేపీ అధికారంలోకి రావడం పక్కా అని ధీమా వ్యక్తం చేశారు. హిందూ విద్యార్థులందరికీ బొట్టు తప్పనిసరి చేస్తామని స్పష్టం చేశారు. హిందూ సంస్కృతి, సంప్రదాయాలను పాటించేలా చర్యలు తీసుకుంటామని బండి సంజయ్ కుమార్ పేర్కొన్నారు.

# పోలీసుల నిర్లక్ష్యం.. విద్యార్థినులను వేధిస్తున్న టీచర్పై



**హైదరాబాద్:** కాంగ్రెస్ సర్కార్ పాలనలో అమ్మాయిలకు రక్షణ లేకుండా పోతుంది. ఆకతాయిలు మైనర్ బాలికలపై వేధింపులకు పాల్పడుతూ పోలీసుల భయం లేకుండా యధేచ్ఛగా తప్పించుకు తిరుగుతున్నారు. మరోవైపు పోలీసులు కూడా ఫిర్యాదులు నమోదైనా నిందితులపై నిఘా పెట్టడంలో, వారిపై చర్యలు తీసుకోవడంలో పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తున్నారు.ఇటీవలే షాబాద్ ఘటన రాష్ట్రవ్యాప్తంగా సంచలనం రేపి న విషయం తెలిసిందే. పోక్సో నిందితుడు రాజ్కుమార్కు అరెస్ట్ చేయకుండా వదిలేసి షాబాద్ హత్యల ఘటనకు కారణమైన పోలీస ుల నిర్లక్ష్యంపై పెద్ద ఎత్తు విమర్శలు వచ్చాయి. యాదాద్రి భువనగిరి జిల్లాలో పోలీసుల నిర్లక్ష్యంతో పోక్సో కేసు నిందితుడు బాధిత బాలికను ఎత్తుకెళ్లాడు. ఈ ఘటనలు మరువక ముందే తాజాగా హైదరాబాద్ -- తిలక్నగర్లోని శ్రీ విద్యా పాఠశాలలో మాథ్స్ టీచర్ రవితేజ విద్యార్థినులను అసభ్యంగా వేధిస్తున్న ఘటన వెలుగులోకి వచ్చింది.ఈ విషయమై విద్యార్థినుల తల్లిదండ్రులు టీచర్పై ఫిర్యాదు చేయగా, ఎఫ్ఐఆర్ నమోదైనా ఇప్పటికీ పోలీసులు చర్యలు తీసుకోకపోవడం గమనార్హం. ఈ ఘటనపై పోలీసులను అడిగితే మాకు వేరే పనులు ఉండవా..

# నొప్పులు వచ్చినా వైద్యులు రాకపోవడంతో.. నిల్చున్న చోటే ప్రసవించిన గర్భిణీ.



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:** ప్రభుత్వ ఆసుపత్రుల్లో పేదలకు మెరుగైన వైద్యం అందిస్తున్నామని పాలకులు చెప్తున్న మాటలు క్షేత్రస్థాయిలో ఏ విధంగా నీరుగారుతున్నాయో చెప్పడానికి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో జరిగిన ఈ ఘటనే నిదర్శనం. ఇక్కడి మాతా శిశు సంరక్షణ కేంద్రంలో వైద్యుల బాధ్యతారాహిత్యం పరాకాష్టకు చేరింది. కాన్పు కోసం వచ్చిన ఒక గర్భిణిని చేర్చుకుని తక్షణ చికిత్స అందించడంలో అక్కడి డ్యూటీ డాక్టర్లు, నర్సులు ఘోరంగా విఫలం అయ్యారు. ఆమె పురిటి నొప్పులతో తీవ్రంగా బాధ పడుతున్నా పట్టించుకోలేదు. దీంతో నిల్చున్న చోటే సదరు గర్భిణీ ప్రసవించింది. పుడుతు ండగానే బిడ్డ కింద పడిపోవడంతో.. తీవ్ర గాయాలపాలైంది. ఆ పూర్తి వివరాలు మీకోసం.బాధిత కుటుంబ సభ్యుల కథనం ప్రకారం.. తీవ్రమైన ప్రసవ నొప్పులతో బాధ పడుతున్న గర్భిణిని డెలివరీ నిమిత్తం మాతా శిశు సంరక్షణ కేంద్రానికి తీసుకొచ్చారు. ఆమె నొప్పులతో విలవిల్లాడుతున్నా. అత్యవసరంగా లేబర్ వార్డుకు తరలించాల్సిన వైద్యులు ఆ గర్భిణిని పూర్తిగా నిర్లక్ష్యం చేశారు. సమయం గడుస్తున్న కొద్దీ నొప్పులు మరింత తీవ్రం కావడంతో.. ఆసుపత్రి ప్రాంగణంలోనే నిలబడి ఉన్న సదరు మహిళ అలా నిలబడే పండంటి బిడ్డకు జన్మను ఇచ్చింది. ఈ ప్రక్రియలో నవజాత శిశువు నిలబడి ఉన్న ఎత్తు నుంచి నేరుగా గట్టి నేలపై పడిపోయింది. దీనితో పసికందు తలకు, శరీరానికి తీవ్రమైన గాయాలు అయ్యాయి.

# వివాహేతర బంధంలో కొత్తరకం ట్విస్ట్ - వేరొక మహిళతో స్నేహం చేస్తోందని ప్రియురాలి హత్య



**హుజురాబాద్:** భర్త మరణంతో ఒంటరైన మహిళ ఓ మనిషిని నమ్మింది. అతనే సర్వస్వమనుకుని సహజీవనం చేస్తోంది. ఇద్దరూ కలిసి అయినవారికి దూరం గా వేరొక ఊరిలో కాపురం పెట్టారు. అక్కడ ఆమెకు వేరొక మహిళతో పరిచయం ఏర్పడి ంది. పరిచయం కాస్త స్నేహంగా మారి తన కష్టసుఖాలు పంచుకునేంతా బలపడింది. అదే ఆ మహిళపాలిట శాపంగా మారింది. చివరకు స్నేహితురాలి ఇంట్లోని బావిలో శవంగా తేలింది. అసలేం జరిగిందంటే : హుజూరాబాద్ ఏసీపీ మాధవి కథనం ప్రకారం కరీంనగర్ జిల్లా హుజూరాబాద్లోని ఓ ఇంట్లోని బావిలో ఈ నెల 11న ఓ మృతదేహం బయటపడింది. మామిండ్లవాడకు చెందిన ముత్తోజు భాగ్య అనే మహిళ తన ఇంటి ఆవరణలోని బావిలో మృతదేహాన్ని గుర్తించి పోలీసులకు సమాచారం అందించింది. వారు వచ్చి బావిలోంచి మృతదేహాన్ని బయటకు తీయించారు. మృతురాలు స్థానికంగా నివాసముండే చింత సునీతగా గుర్తించారు. మృతురాలి మెడకు చీరతో ఉరివేసినట్లు ఆనవాళ్లు ఉన్నాయి. ముఖం, పెదాలపై గాయాలున్నట్లు పోలీసులు గుర్తించారు.వేరొక మహిళతో స్నేహం చేస్తోందని : పోతిరెడ్డిపేట గ్రామానికి చెందిన 35 ఏళ్ల చింత సునీత, కుమార్ దంపతులకు ఇద్దరు ఆడపిల్లలు సంతానమున్నారు. ఐదేళ్ల కిందట కుమార్ మృతిచెందాడు. అప్పటి నుంచి సునీత మోతె కిరణ్ అనే వ్యక్తితో సహజీవనం చేస్తోంది. ఇద్దరూ కలిసి హుజూరాబాద్లోని మామిండ్లవా డలో నివాసముంటున్నారు. సునీతకు తన ఇంటి పక్కనే ఉండే భాగ్య అనే మహిళతో పరిచయమై మంచి స్నేహితులుగా మారారు. తన కష్టసుఖాలన్నీ సునీత భాగ్యతో చెప్పుకునేది. భాగ్య, సునీతల మధ్య బలపడిన స్నేహం కిరణ్కు ఏమాత్రం నచ్చలేదు. తనతో మాట్లాడొద్దంటూ పలుమార్లు సునీతను హెచ్చరించాడు. ప్రియురాలిని హతమార్చి, బావిలో పడేసి : కొన్నాళ్లకు కిరణ్, సునీతల మధ్య సఖ్యత లోపించింది. దీంతో వారిద్దరి మధ్య తరచూ గొడవలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో కిరణ్ను కాదని సునీత భాగ్య ఇంట్లో తలదాచుకునేది. ఇది కిరణ్కు మరింత కోపం తెప్పించింది. ఈ నెల 10న కిరణ్, సునీత ఇద్దరూ కలిసి మద్యం సేవించారు. భాగ్యతో స్నేహం చేయడం మానుకోవాలంటూ మరోసారి గొడవపడిన కిరణ్ సునీతను తీవ్రంగా కొట్టి గొంతునులిమి చంపాడు. కేసును భాగ్యపై నెట్టేందుకు ఎవరికి అనుమానం రాకుండా మృతదేహాన్ని భాగ్య ఇంటి ఆవరణలోని బావిలో పడేశాడు."భాగ్య ఇంటికి వెళ్లొద్దని ప్రియుడు వారించినా సునీత వెళ్లడంతో పాటు, ఆమె కుమారుడికి రూ.10 వేల నగదును కూడా అప్పు ఇచ్చింది. ఆ విషయంలో ఇంట్లో గొడవలు జరిగాయి. సునీత ఎదురుతిరుగుతుంటే, తన మాట వినడం లేదనే ఉద్దేశంతో ఆమెను చంపాలని పథకం రచించాడు. ఈనెల 10 తేదీన వారిద్దరూ ఆల్కహాల్ తీసుకున్నారు. భోజనం తర్వాత ఇద్దరి మధ్య మళ్లీ గొడవ జరిగింది. సునీత నిద్రిస్తున్న క్రమంలో ఆమె గొంతుకు ఉరిపెట్టి చంపేశాడు. అనంతరం ప్రియురాలి మృతదేహాన్ని భాగ్య ఇంట్లోని బావిలో పడేశాడు"

printed published and owned by CHILVERA SHIVAKUMAR and printed JWAALA PRINTERS H.NO.- 10-15/1/A, KUMMARI GAINI,MANDAL PAPANNAPETA, DISTRICT, MEDAK, TELANGANA- 502303- Gmail.medaktoday94@gmail.com,Editor: CHILVERA SHIVAKUMAR. RNI NO.TELTEL. 2023 ,88524, 9948265095.9494117870..